# మీరే చెప్పండి?

రచన:
శ్రీ బి. వి. పట్నాయక్

(గతసంచిక తరువాయి)

నీ ఇంటి సమస్యలను చూస్తుంటే నాకు జాలి వేస్తుంది. నీ కోరికలను తీర్చడానికి జయాప జయాలకూ డలెక్క చెయ్యను. తోటి మానవుడు ఇన్ని బాధలు పడుతుంటే చూస్తూ వూరుకోవడం మనిషిగా నా కర్తవ్యం కాదు. తోటి మానవుడుగా నిన్ను ఆదుకుంటాను !'' అని మాట యిచ్చాడు రంగారావు.

రంగారావు మాటలకు మధు ఎంతగానో ఆనందించాడు.

ఎలక్షన్ల రోజు వచ్చింది. ఓటు హక్కువున్న ప్రతి మనిషి ఓటు వేస్తున్నాడు. అక్కడక్కడ ఒకరి ఓటు ఇంకొకరు వేస్తున్నారు. ఆ రోజు పేదోలందరికీ ఆనందమే. కారణం ఓటుకి పది రూపాయలు, పదిహేను రూపాయలు యిచ్చారు. న్యాయంగా ఓటును అమ్మడం దేశ ద్రోహం. కాని ఆ రోజైనా కడుపు నిండా తినాలని ఓట్లు అమ్ముకుంటున్నారు పేద ప్రజలు.

సాయంకాలం నాలుగు గంటలయింది. బూతులన్నీ మూసేసారు.

ఆ రోజు గడచి పోయింది. మర్నాడు మా నియోజక వర్గంలో లెక్క పెడుతున్నారు.

గంటలు గడుస్తున్న కొలదీ మధు ప్రక్క యింటిలో ఉన్న రేడియో దగ్గరకు వెళ్ళాడు. రేడియోలో ఒక్కొక్క నియోజక వర్గం ఫలితాలు చెప్పుతున్నారు. కొందరు మనుషులు ఆ ఫలితాలను కాగితాలపై రాస్తూ ఏ యే పార్టీకి ఎన్ని-ఎన్ని సీట్లు వచ్చాయో తెలుసుకుంటున్నారు. పందేలు వేసుకున్న వారిలో గెల్చినవారు ఆనందంతో అరుస్తున్నారు. పందెంలో పోయినవారు జాగ్రత్తగా యింటికి వచ్చి పడుకుంటున్నారు.

ఎలక్షన్లలో పోటీ చేసిన వ్యక్తులలో కొందరికి ఆనందం గెలిచామనే భావంతో. ఓడిపోయామనే భావంతో కొందరికి దుఃఖం. డిపాజిట్లు కోల్పోయారని కొందరికి అవమానం.

మధు ఎన్నికల ఫలితాలను వింటూ ఒక్కసారి గట్టిగా ఆనందంతో కేక వేసాడు. కారణం తన నియోజకవర్గంలో తను అనుకొనే వ్యక్తి రంగారావు అత్యధిక మెజారిటీతో గెలిచాడు. మధు ఆనందానికి అవధులు లేవు.

రంగారావు యింటికి ఒకటే పరుగుతో వెళ్ళాడు మధు. ''సార్ ! మీరు గెలిచారు. అదికూడ అత్యధిక మెజారిటీతో సార్ !'' ఆతృతతో అన్నాడు మధు.

''మధూ ! నీ మాటలు నిజమయ్యాయి. నేను గెలవడమే కాదు. మా పార్టీయే అధికారములోనికి వచ్చింది. నీకు ఉద్యోగం వచ్చే ఏర్పాట్లు ఈ రోజునుండి చేబడతాను'' అని ఆనందంతో అన్నాడు రంగారావు. రంగారావుకి మినిష్టర్ షిప్‌కూడ వచ్చింది.

మధుకి ఇంటర్వ్యూ వచ్చింది. ఇంటర్వ్యూ కవరు చూసి మధు ఆనందానికి అవధుల్లేవు, ఇంటర్వ్యూకి హాజరయ్యేడు. ఆఫీసరు అడిగే ప్రశ్నలకు తనకుండే జ్ఞానంతో సమాధానాలు చెప్పాడు. ఇంటర్వ్యూలో మధుకి సంతృప్తిపాలు ఎక్కువగా కనిపించింది.

ఒకరోజు మధుకి పోస్టుమాన్ ఒక కవరు తెచ్చి యిచ్చాడు. ఆ కవరు విప్పి చూశాడు. అందులో తన జీవితానికి దారి చూపెట్టిన అపాయింట్‌మెంట్ ఆర్డరుంది. అది ఎంప్లాయిమెంటు ఆఫీసులో క్లర్కు ఉద్యోగం.

ఆ కాగితంలోనే రంగారావు దేవుడులా కనిపించాడు మధుకి. ఒక్క దెబ్బకి సమస్యలన్నీ తీరి పోయాయి. సమస్యలన్నీ రాజులకు వుండే రాచకురుపుల్లా ఒకప్పుడు మధుకి ఉండేవి. రాచకురుపులన్నీ తగ్గిపోయి రాజ్యం మీద ఆశ పెంచుకున్న రాజులా మధుకు సమస్యలన్నీ తగ్గిపోయి జీవితం మీద ఆశ పెంచుకున్నాడు.

* * *

అప్లికేషను తీసుకొని నింపి తీసుకు వచ్చాడు. నడి వయస్సులోవున్న కుర్రాడు అతనితో వయసు మళ్ళిన మనిషి.

మధు వయసుమల్లిన మనిషిని ఉద్దేశిస్తూ, మాట్లాడుతూ ''సార్ ! నేను జ్ఞాపకపి వున్నానా ?'' అని ప్రశ్నించాడు.

''జ్ఞాపకం లేవు.'' అని సమాధానమిచ్చాడు వయసు మళ్ళిన మనిషి.

''జీవితాలతో చెలగాటమాడే మీకు ఆ వ్యక్తులు జ్ఞాపకం వుంటారా ? నాలాంటి వారి ఎందరి జీవితాలతో ఆడు

# దేవుడు చూడని ఓ దృశ్యం!

'అన్నపూర్ణ' హోటల్ ముందు
పాలరాతి మెట్లవద్ద కూర్చొని
"అయ్యా! బాబుల్లారా! నిన్నటినుండి
పిడికెడు అన్నం కూడా దొరకలేదు
పాలకొరకు పసికందు ప్రాణాలు తీస్తూంది
చూడండీ పుణ్యాత్ముల్లారా! ధర్మం చేయం
డంటూ,

ఓ సూటువాలా బూటుకాలు—
కళ్ళకద్దుకొని కడు దీనంగా యాచిస్తోంది,

చిరుగులవలువలలో తన అందాల్ని దాచుకోలేని
ఓ ఇరవై ఏళ్ళ ప్రాయంగల బిక్షుకురాలు!

అప్పుడే సీట్ గా నిగనిగలాడేలా పాలిష్
చేయించుకొన్న ఖరీదైన తన బూట్లు
భిక్షగత్తె హస్త స్పర్శతో—
మలినమైపోవడంతో మహా ఆగ్రహం చెంది
విదిలించికొట్టి, హుందాగా లోనికెళ్ళాడు—

ఓ లక్షాధికారి ఏకైక పుత్రుడు
అతని(కి)తో(డు) వున్నాడో మిత్రుడు!

అంతగా ఆకలి లేకపోయినా
అనేక పదార్థాలు ఆర్డరిచ్చి తెప్పించికొని
అవి సగానికి సగం ప్లేట్లలోనే వదిలేసి లేచి,
సర్వారాయుడు తెచ్చిన
ఎనిమిది రూపాయల బిల్లుకు
వాడి మెప్పు పొందాలని,
తన గొప్పతనం గుర్తించాలని,
'టిప్పు'గా రెండ్రూపాయలు జోడించి,
పది రూపాయల కాగితాన్ని నిర్లక్షంగా—
బిల్లుతోపాటూ ప్లేటులో విడచి,
మిత్రుడితో బయటకు నడిచాడు!

హోటల్ ముందు మెట్లవద్ద—
గుక్కపట్టి ఏడుస్తూ, పాలకోసం ప్రాకులాడుతున్న
చంటిపాప ఆకలి తీర్చ
తన జాకెట్ బటన్స్ తప్పించి కూర్చొన్న
ఆ భిక్షగత్తె వక్షోజ సౌందర్యాన్ని—
'కసి'గా, 'ఖుషీ'గా తిలకించి

సిగరెట్ పొగ ఆమె మొహంమీద
రింగు రింగులుగా వదల్తూ—
"ఏం పిల్లా! రూం కొస్తావా?
వచ్చి, మా ఆకలి తీరిస్తే,

నీ ఆకలి తీరడానికి వరి అన్నమే కాదు
పాపకో పాలడబ్బా కూడా అందిస్తా!" నంటూ
చిలిపిగా నవ్వి తను వేసిన జోక్ కి
ప్రక్కనున్న మిత్రుడు నవ్వాడో లేదోననిచూసి
కన్నుగీటి వెళుతున్న కామాంధుణ్ణి,
ఈ రసమయ దృశ్యాన్ని,
అగరొత్తుల పొగలమధ్య ఉక్కిరిబిక్కిరౌతూ—
కళ్ళు తెరచి గమనించలేకపోయాడు
పాపం! అద్దాల ఫ్రేంలో బంధింపబడిన—
హోటల్ లోని దేవుడు!

—యస్. ఆర్. ప్రతాపరెడ్డి

---

కున్నారో పాపం। వయస్సుకూడ మళ్ళింది. జ్ఞాపక శక్తికూడ లేదు."

"ఒకప్పుడు మీరు ఈ సీట్లో కూర్చుని నా జీవితంతో చెలగాటమాడేరు. ఈరోజు నేనూ ఈ సీట్లో కూర్చున్నాను. మీ అబ్బాయి జీవితంతో ఆడుకుంటే ఎలా వుంటుంది? అధికారం వుండి లోకమే అంధకారముగా మీకు అగుపించింది. అప్పుడు ఆ రోజు జరిగే సంఘటనకు ఈ రోజు నేను ప్రతీకారం తీర్చుకుంటే ఎలా వుంటుంది? మీరే చెప్పండి?"

"అనుభవించే వాడికి తెలుస్తుంది బాధ - నేను మీలా అధికారం వుందని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే? సారీ.... నేను మీలా ప్రవర్తించను. మీలా ప్రవర్తించి దేశానికి, సమాజంలో ఆశగా బ్రతుకుతున్న మనిషికి ద్రోహం చెయ్యను; చెయ్యలేను. నేను భావి భారతీయుణ్ణి. ముందు తరానికి పునాది రాయిగా నిలచి అన్యాయాన్ని, అవినీతిని కలిపి సమాధి కట్టవలసిన వాడే।" ప్రశ్నలు మీద ప్రశ్నలు వేసి పేరు నమోదు చేయించుకున్నాడు మధు.

మధు ప్రశ్నలకు సమాధానాలుచెప్పక శిలవలె నిలబడి పోయాడు వయసుమళ్ళిన మనిషి.

సంపూర్ణం.